జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం

నల్లగొండ- సూర్యాపేట

యాదాద్రి భువనగిరి

ఆదివారం | 18 | ఫిబ్రవరి | 2024 పేజీలు: 10



## శ్వేత పత్రంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్ కుమార్ రెడ్డి



నేరేడుచర్ల ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)తెలంగాణలో నీటిపారుదల రంగంపై శ్వేతపత్రాన్ని ఈరోజు అసెంబ్లీలో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 90 నిమిషాల పాటు సవివరమైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమర్పించారు.సాగర్ లో నీరు తక్కువగా ఉండటం వలన అరుతాడులు పంటలకు నీరు ఇవ్వలేక పోతున్నాము అని కరెంటు కోత తగించలని 24గం కరెంటు ఇస్తమని ఆయన అన్నారు. గత పాలనలో ప్రాజెక్టులపై జరిగిన అవినీతి అక్రమాలను అసెంబ్లీలో ఎండ కట్టారు...

# కన్నుల పండుగగా కల్యాణోత్సవం





### ఘనంగా శ్రీశ్రీశ్రీ జడల రామలింగేశ్వర స్వామి కళ్యాణం

### వేద పండితులు వేదమంత్రోచ్ఛరణల నడుమ కల్యాణ తంతు

### స్వామి వారికి రోడ్డు భవనాల సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం శేష వస్త్రాలు సమర్పణ

### ప్రజలు పాడి పంటలతో, సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలి

### రాబోయే మూడు నెలల్లో బ్రాహ్మణ వెళ్ళేంల ప్రాజెక్టు నుండి నీటిని విడుదల

### రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ పిబ్రవరి 17(ప్రజాజ్యోతి): ప్రజలు పాడి పంటలతో, సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆకాంక్షించారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం, చెరువుగట్టు శ్రీ శ్రీ శ్రీ జడల రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చెరువు గట్టు గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం తెల్లవారు జామున కల్యాణోత్సవం కన్నుల పండుగగా వైభవంగా జరిగింది. ప్రధాన ఆలయం నుంచి స్వామి వారిని, అమ్మవారిని నంది వాహనంపై మంగళవాయిద్యాలు, భజనల మధ్య కల్యాణ మండపం వద్దకు తీసుకొచ్చారు. వేద పండితులు వేదమంత్రోచ్ఛరణల నడుమ కల్యాణ తంతు జరిపించారు. స్వామి వారికి మంత్రి శేష వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాబోయే మూడు నెలల్లో బ్రాహ్మణ వెళ్ళేంల ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేస్తామని అన్నారు. మొదటి ..మిగతా 2లో

## పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలి

### ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హరిచందన దాసరి



నల్లగొండ పిబ్రవరి 17(ప్రజాజ్యోతి): రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లి లో ఉన్న గోదాములో ఏర్పాటు చేయనున్న ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హరిచందన దాసరి అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె జిల్లా ఎస్పీ చందన దీప్తి, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, సంబంధిత అధికారులతో కలిసి అని శెట్టి దుప్పలపల్లి వద్ద ఉన్న గోదాములో ఏర్పాటు ..మిగతా 2లో

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి..

### గ్రీన్ వుడ్ పాఠశాల మోటివేషనల్ స్పీచ్, యాన్యువల్ అవార్డ్స్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రపంచ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్, ఐఆర్ఎస్ సందీప్ బాగ

2





## పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలి

మొదటి పేజీ తరువాయి...

చేయనున్న కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఇక్కడ ఏర్పాటు చేసే కౌంటింగ్ కేంద్రంలో 7 నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే .ఇందులో భాగంగా స్ట్రాంగ్ రూములను సైతం ఈ కేంద్రంలోనే ఏర్పాటు చేయనున్నారు. ఇదివరకే 6 స్ట్రాంగ్ రూములు ఉండగా మరో స్ట్రాంగ్ రూమును ఏర్పాటు చేయాలని పంచాయతీరాజ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అడిషనల్ ఎస్పీ నాయక్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, పంచాయతీరాజ్ డి ఈ నాగయ్య, ట్రాన్స్కో అధికారులు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి..

చీకటిని పారదోలే వెలుగే విద్య

నారినీ తల్లిని గౌరవించడం ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలి.

సెల్ఫోన్ వినియోగం ద్వారా విద్యార్థులకు మరుగున పడుతుంది

పుస్తకాలు ఉండాల్సిన చేతిలో సెల్ ఫోన్లు

గ్రీన్ వుడ్ పాఠశాల మోటివేషనల్ స్పీచ్, యాన్యువల్ అవార్డ్స్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రపంచ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్, ఐఆర్ఎస్ సందీప్ బాగ




హుజూర్ నగర్ ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి): విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్షలతో ముందుకు సాగాలని ప్రపంచ టేబుల్ టెన్నిస్ క్రీడాకారుని నైనా జైశ్వాల్, ఐఆర్ఎస్ సందీప్ అన్నారు.శనివారం హుజూర్ నగర్ లోని గ్రీన్ వుడ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన మోటివేషనల్ స్పీచ్, యాన్యువల్ అవార్డ్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడారు.తల్లిదండ్రులు గురువుల పట్ల గౌరవంగా మెలిగి ఆత్మబలంతో చెమట చిందించి జీవితంలో విజయం సాధించాలన్నారు.నారీని తల్లిని గౌరవించడం నేర్చుకోవాలన్నారు.ప్రతి ఒక్కరిలో ఏదో ఒక టాలెంట్ దాగి ఉంటుందన్నారు,చదువు అనేది చీకటిని పారదోలే వెలుతురు లాంటిదని,విద్యతో పాటు సంస్కారం కూడా నేర్చుకోవాలని నైనా జైశ్వాల్ అన్నారు. సెల్ ఫోన్ వినియోగించడం ద్వారా విద్యార్థుల ప్రతిభ మరుగున పడుతుందని అవసరం మేరకే సెల్ఫోన్ వినియోగించడం మంచిది అన్నారు. సందీప్ మాట్లాడుతూ తాను గ్రామీణ ప్రాంతమైన హుజూర్ నగర్ నందే చదువుకొని నేడు ఐఆర్ఎస్ గా ఎంపిక అవ్వడానికి గురువులు తల్లిదండ్రుల యొక్క ప్రోత్సాహం మరువ లేదన్నారు. ప్రతి ఒక్కరు శ్రద్ధతో చదివి వారి పుట్టిన ప్రాంతానికి మరియు తల్లిదండ్రులని గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. జీవితంలో విజయాలు సాధించిన వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు పరీక్షలు ఉన్నప్పుడే చదవకుండా ప్రతిరోజు ఒక పరీక్షలాగా భావించి చదివితే విద్యార్థులు అందరూ కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి సులభం అవుతుందని అన్నారు. అనంతరం విద్యార్థులకు అవార్డులను అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రీన్ వుడ్ పాఠశాల చైర్మన్.తుమ్మ మర్రెడ్డి డైరెక్టర్ సరిత, కరస్పాండెంట్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా కల్యాణోత్సవం

మొదటి పేజీ తరువాయి...

విడతలో 60 వేల ఎకరాలకు నీటి విడుదల చేస్తామని, అదే రోజు సీఎం రేవంత్ రెడ్డిచే సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. చెరువుగట్టుకు రెండో ఘాట్ రోడ్డు, భక్తులు నిద్రించేందుకు మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాబోయే కాలంలో బ్రాహ్మణ వెల్లంల, ఎస్ఎల్ బీసీ, డిండి ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల సమస్యలు పరిష్కరించి పేదల గుండెల్లో ఉంటామని అన్నారు. తెల్లవారుజామున జరిగిన స్వామి వారి కల్యాణ మహోత్సవానికి అలాగే రాబోయే 4 రోజులలో వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మొక్కులు సమర్పించేందుకు భక్తులకు అనుమతించాలని తెలిపారు. స్వామి వారి ఉత్సవాలు తిలకించేందుకు భక్తులకు ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వాహనాలను పార్కింగ్ ప్రదేశాల్లో నిలిపేసి గట్టుపైకి రావాలని, పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారని అందుకు అనుగుణంగా మౌళిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా తన సహకారం అందిస్తానని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఈ







కల్యాణోత్సవానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు హాజరయ్యారు. మునిసిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ డి ఓ రవి, డి ఎస్ పి శివరాం రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. నవీన్, వేద పండితులు బ్రహ్మశ్రీ అల్లవరపు సుబ్రమణ్య దీక్షాతావదాని, శివశ్రీ డాక్టర్ పి. నీలకంఠ శివాచార్య, ప్రధాన అర్చకులు డాక్టర్ పి. రామలింగేశ్వర శర్మ, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లాతో పాటు, ఇతర జిల్లాల నుండి దాదాపు లక్ష మంది భక్తులు తరలివచ్చి స్వామి వారి కల్యాణాన్ని తిలకించారు.



# సాగర్ సిమెంట్ ప్రజాభిప్రాయ సేకరణకు ప్రజల మద్దతు

గ్రామాల అభివృద్ధికి సహకారం అందిస్తాం యాజమాన్యం

డిఎంఎఫ్టి, సిఎస్ఆర్ నిధులు గ్రామాల అభివృద్ధికి విడుదల చేస్తాం

జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు




మఠంపల్లి జనవరి 17 ప్రజా జ్యోతి :సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం సాగర్ సిమెంట్స్ పరిశ్రమ యొక్క లింకర్ ఉత్పత్తి 1.0 ఎంటిపీఏ నుండి 2.5 ఎంటిపీఏ వరకు మరియు సిమెంట్ ఉత్పత్తిని 1.5 ఎంటివీఏ నుండి 3.8 ఎంటిపీఏ నూతన లైన్ 2 నిర్మాణం ద్వారా మరియు పవర్ ప్లాంట్ సామర్థ్యమును ఐదు మెగావాట్ల నుండి 12 మెగావాట్ల వరకు పెంచుట ద్వారా ప్రస్తుత సిమెంటు ప్లాంటు మైనింగ్ విస్తరణ కొరకు యొక్క ప్రధాన అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని సాగర్ సిమెంట్స్ వారు ఉత్పత్తి ని పెంచాలని ప్రతిపాదించారు. దానిలో భాగంగానే శనివారం ప్రజాభిప్రాయ సేకరణ ప్యా నెల్ కమిటీ చైర్మన్ సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు అధ్యక్షతన,ఉమ్మడి నల్గొండ జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ సురేష్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ సున్నపురాయి గని యొక్క ఉత్పత్తి సామర్థ్యాన్ని 3.8 నుండి 5.4 ఎం టి పి ఎ కు పెంచుటకు, వీటితో పాటు 1x1000 టి పి హెచ్ క్రషర్ను నెలకొల్పుటకు ప్రస్తుతం ఉన్న లీజ్ ఏరియా అయినా 328.58 హెక్టార్లలో సున్నపురాయి గనిని విస్తరించుటకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన ప్రజా ప్రతి నిధులు వివిధ కుల సంఘాల నాయకులు ఎన్జీవోస్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాలని గ్రామాల అభివృద్ధికి సహకరించాలని సిఎస్ఆర్ ఫండ్స్ డిఎంఎఫ్టి నిధులు మండలానికి చెందిన గ్రామాలకు మాత్రమే వినియోగించాలని కోరారు. ముఖ్యంగా పెదవేడు గ్రామంలో హాస్పిటల్ నిర్మించి ఎంబిబిఎస్ డాక్టర్లు మరియు సిబ్బందిని నియమించాలని, వాటి నిర్వహణ ఫ్యాక్టరీ యాజమాన్యం వారి నిర్వహించాలని స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎన్నో సంవత్సరాలుగా కర్మాగారంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులను పర్మినెంట్ చేయాలని కృష్ణా నదిపై నిర్మించిన పెదవీడు లిఫ్టు నిర్వహణ బాధ్యత సిమెంటు ఫ్యాక్టరీ యాజమాన్యం వారు తీసుకోవడం వల్ల రెండు పంటలు సమృద్ధిగా పండుతున్నాయని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటరావు మాట్లాడుతూ ఫ్యాక్టరీ యాజమాన్యం గ్రామాలలో నర్సరీ నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలు పెంచాలని అది వారి బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. సి ఎస్ ఆర్ ఫండ్స్ ను డిఎంఎఫ్టి ఫండ్స్ ను స్థానికంగా కేటాయించేందుకు సహకరిస్తామని ఇందుకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నేతృత్వంలో త్వరలో సమావేశం కానున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు అలజడులు జరగకుండా ఏ ఎస్ పి నాగేశ్వరరావు పర్యవేక్షణలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డి, కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి హుజూర్నగర్ సిఐ గజ్జె చరమందరాజు మఠంపల్లి తహశీల్దార్ ఎల్ మంగా మఠంపల్లి ఎస్సై రామాంజనేయులు సాగర్ సిమెంట్స్ యాజమాన్యం మోహన్ రెడ్డి హరిదాస్ వెంకట్ రెడ్డి కెసిఆర్ కాంట్రాక్టు రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ రాష్ట్ర కార్యదర్శి రావూరి విజయభాస్కర్ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బాల చంద్రు ఎంపీపీ పార్వతీ కొండా నాయక్ జెడ్పిటిసి బానోతు జగన్ నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముఖ్య మంజీ నాయక్ రఘునాథపాలెం ఎంపీటీసీ 2 గుండా బ్రహ్మారెడ్డి మాజీ సర్పంచ్ లు బీబీ కుతుబ్ ఆదూరి కిషోర్ రెడ్డి విజయ నాగేశ్వర్ రావు చిలక గురువయ్య ఎంపీటీసీలు కుందూరు వెంకటరెడ్డి బానోతు సైదమ్మ భూక్య జ్యోతి చింతారెడ్డి నాగిరెడ్డి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రాపోలు నవీన్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దేవపాంగు బాబు మొగిలి మట్టపల్లి యాదవ్ కొత్తపల్లి ప్రజా నాట్య కళా మండలి బాదే నర్సయ్య నాయకులు నవీన్ నాయక్ కృపానందం కరీం మహేష్ గౌడ్ కర్నె వెంకటేశ్వర్లు దైదరాయులు కొమ్ము సైదులు మరియు ఎన్జీవోస్ తదితర నాయకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## జాతర కోసం వేగంగా ముస్తాబవుతున్న

# చిన్న మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మలు

రాజపేట ఫిబ్రవరి, 17 (ప్రజా జ్యోతి )చిన్న మేడారం యాదాద్రి భువనగిరి జిల్లా లోని రాజపేట మండలంలోని బూరుగుపల్లి కుర్రారం రెవెన్యూ గ్రామాలలో జరిగే మహా జాతర. ఈ జాతర 1994లో ప్రారంభమై అయి, అమ్మవారి ఆశీస్సులు మరియు ప్రజలు సహకరించడం వల్ల 30 సంవత్సరాల గా మహోత్తరముగా జాతరను శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం ట్రస్ట్ కమిటీ విజయవంతంగా నడిపిస్తున్నారు . ఈ నెల ఫిబ్రవరి 20 తారీకు నుండి 24 వరకు జరిగే జాతర ను మండల ప్రజల సహకారంతో ఘనంగా నిర్వహించాలని ఆర్గనైజేషన్ సభ్యులు చింతల సంపత్, చింతల అంజయ్య, చింతల సత్తయ్య, చింతల సురేందర్లు అన్నారు.ఈ నెల 20/02/2024 నాడు సాయంత్రం ఐదు గంటలకు బూరుగుపల్లి గ్రామం నుండి ఎల్లమ్మ బోనాలు తో గ్రామస్తులు బయలుదేరి 2కిలో మీటరులు కాలినడకతో చిన్న మేడారం లో ఉన్న శ్రీ ఎల్లమ్మ తల్లి గద్దె వరకు వచ్చిన నైవేద్యం సమర్పిస్తామని. సాయంత్రం ఏడు గంటలకు కుర్రారం గ్రామస్తులు బోనాలతో బయలుదేరి రెండు కిలోమీటర్ల కాలినడకతో చిన్న మేడారంలో ఉన్న శ్రీ ఎల్లమ్మ తల్లి గద్దె వరకు వచ్చి నైవేద్యం సమర్పించి తిరిగి వాళ్ల వాళ్ల గ్రామాలకు వెళ్తారుఅని తెలిపారు .ఈ దృశ్యం అందర్నీ కనువిందు చేస్తుందని చెప్పారు.



21/02/2024 నాడు మధ్యాహ్నం మూడు గంటలకు చిన్న మేడారం నుండి పూజారులు బయలుదేరి కిలోమీటర్ దూరంలో ఉన్న జంపన్న గద్దె కు పూజలు చేసి కుర్రారం ఏదుల గుట్ట పై వరకు చేరుతారు. అక్కడ సారలమ్మ గుడి వద్ద పూజలు చేసి అక్కడినుండి అమ్మవారి కుంకుమ పసుపు బరనులు మరియు జలకండువా తీసుకొని కాలినడక ద్వారా చిన్నమేడారంలో ఉన్న సారలమ్మ గద్ద పైకి 6 గంటలలోపు తీసుకొస్తారు అని తెలిపారు.

22/02/2024 నాడు మూడు గంటలకు పూజలు బూరుపల్లి వైపు ఉన్న పులిగుట్ట వద్దకు చేరుకుని అక్కడ అమ్మవారికి పూజలు చేసి అమ్మవారి యొక్క కుంకుమ పసుపు భరణలు తీసుకుని కాలినడకతో దాదాపు కిలోమీటర్ నడిచి చిన్న మేడారం లో వున్న సమ్మక్క గద్దపైకి 6 గంటల లోపు తీసుకువస్తామని తెలిపారు.

23/02/2024 నాడు అమ్మవార్లుల గద్దల పైకి వస్తారు కాబట్టి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి వారి మొక్కులు చెల్లించుకుంటారని తెలిపారు.

24/02/2024 నాడు అమ్మవార్లు తిరిగి వన ప్రవేశం చేస్తారు.

పై ఐదు రోజులు చుట్టుముట్టు భక్తులు, కాంతి దీపాలతో మరియు డిజె సౌండ్ తో చిన్న మేడారం ప్రాంతము మార్మోగుతోంది. అదేవిధంగా జిల్లా సంబంధించిన ప్రజాప్రతినిధులు మరియు అధికారులు అమ్మవార్లను దర్శనం చేసుకుంటారాని వారు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## చిట్టెంపహాడ్ ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని పరిశీలించిన ఆర్డిఓ దామోదర్ రావు

పట్టాదారు పాస్ పుస్తకం నకిలీగా నిర్ధారించిన రెవెన్యూ శాఖ

పట్టాదారు పాసు పుస్తకాన్ని వెంటనే రద్దుకు ఆదేశించిన ఆర్డీవో

13గుంటల భూమిని పాఠశాల స్థలంగా నిర్ధారణ

పాఠశాల స్థలం కొరకు స్వాధీన పరుచుకున్న రెవెన్యూ సిబ్బంది.



నాంపల్లి,ఫి బ్రవరి,17(ప్రజాజ్యోతి):మండలంలోని చిట్టెంపహాడ్ ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని శనివారం చందూర్ డివిజన్ ఆర్డిఓ దామోదర్ రావు పరిశీలించారు. ప్రాథమిక పాఠశాల భవన స్థలాన్ని మరియు ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన స్థలమును అక్రమంగా ఆక్రమించి పట్టా మార్పిడి చేస్తున్నారనే విషయం స్థానికులు చేసిన ఫిర్యాదు మేరకు పాఠశాల భవనాలను స్థలాన్ని సందర్శించారు. ఫిర్యాదు మేరకు అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ రికార్డులను పరిశీలించి సర్వేనెంబర్ 2లో చిట్టెంపహాడ్ గ్రామానికి చెందిన ముమ్మడి చంద్రకళ పేరున కలిగిన పట్టాదారు పాస్ పుస్తకం అక్రమ మార్గంలో ధరణి ద్వారా పొంది ఉన్నారని నిర్ధారణ చేసిన పిదప పట్టాదారు పాసు పుస్తకం రద్దుచేసి అట్టి 13 గుంటల స్థలాన్ని పాఠశాలకు చెందినట్లుగా ధ్రువీకరించారు. ఇట్టి స్థలంలో అక్రమంగా చొరబడి నాటిన కడీలను పోలీసు సిబ్బంది రెవెన్యూ సిబ్బంది కలిసి గ్రామపంచాయతీ సిబ్బందితో నాటిన రాతి కడీలను తొలగించారు. ఇట్టి స్థలాన్ని సందర్శించిన వారిలో నాంపల్లి తహసీల్దార్ గుగులోతు దేవ సింగ్, నాంపల్లి సిఐ జలంధర్ రెడ్డి, ఎస్సై లచ్చిరెడ్డి, ఆర్ఐ దయాకర్ రెడ్డి, స్థానిక తాజా మాజీ సర్పంచ్ చంద్రమౌళి, స్థానికులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు

చౌటుప్పల్ ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి) బిఆరెస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను చౌటుప్పల్ లో ఘనంగా నిర్వహించారు.శనివారం చౌటుప్పల్ లోని బిఆరెస్ కార్యాలయంలో మండల, పట్టణ శాఖల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బిఆరెస్ నాయకులు ఒకరికి ఒక్కరు తినుపించుకున్నారు.అనంతరం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రి లోని రోగులకు పండ్లు, బ్రేడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు చిన్నం బాలరాజు కురుమ, యాట యోగానందం, మెట్టు మహేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు ఢిల్లీ మాధవరెడ్డి, అల్మాస్ పేట కృష్ణ, సహాయ కార్యదర్శి దొడ్డి మల్లేష్, సోమిరెడ్డి జనార్దన్ రెడ్డి,ఎండి బాబాషరీఫ్, బొడిగ బాలకృష్ణ, తాడూరి పరమేష్, సుర్వి మల్లేశం గౌడ్, దొడ్డి శ్రీశైలం, కానుగు శేఖర్, గంగాదేవి రమేష్, రాసాల నాగరాజు, పాక రాము తదితరులు పాల్గొన్నారు.





## విశ్వకర్మ యోజనను వినియోగించుకోవాలి

ఎంపిటిసి మీసాల ఉపేందర్

పాలక వీడు, ఫిబ్రవరి 17( ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వం వృత్తి ఆధారిత వారి కోసం ప్రవేశ పెట్టిన విశ్వకర్మ యోజన పథకం ను వినియోగించుకొని జీవనోపాధి పొందాలని ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్ కోరారు.శనివారం నాడు పాలకవీడు, నాగిరెడ్డి గూడెం లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామసభ ల్లో పాల్గొని మాట్లాడారు.విశ్వకర్మ కార్యక్రమం సెప్టెంబర్ 17న ప్రారంభించారని,ఈ పథకం ద్వారా వడ్రంగులు,పడవల తయారీదారులు, ఆయుధ / కవచ తయారీదారులుబీ కమ్మరులు, సుత్తి, ఇంకా పరికరాల తయారీదారులు,. తాళాల తయారీదారులు, బంగారం పని ని చేసే వారుబీ. కుమ్మరులుబీ శిల్పులు (ప్రతిమలు, రాతి చెక్కడం పని చేసేటటువంటి వారు), రాళ్ళను పగులగొట్టే వృత్తి లో ఉండే వారుబీచర్మకారులు /పాదరక్షల తయారీ దారులుబీతాపీ పనివారుబీ గంపలు/చాపలు/చీపురులను తయారు చేసేవారుబీ కొబ్బరి నారతో తయారు అయ్యే వస్తువుల ను చేసే వారు, (సాంప్రదాయిక ఆటబొమ్మల రూపకర్తలు)బీ. క్షురకులు (నాయీ వృత్తిదారులు) పూలమాలలు అల్లే వారు రజకులుబీదర్జీలు,చేపలనుపట్టేందుకుఉపయోగించే వలల ను తయారు చేసేవారు ఈ పథకంలో నమోదు చేసుకొని లబ్ధి పొందాలని సూచించారు. ఆధార్ కార్డు,ఆధార్ కార్డు కి లింక్ అయిన మొబైల్ నెంబర్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ,బ్యాంకు అకౌంట్, రేషన్ కార్డు,లతోఆన్లైన్ సెంటర్స్,మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి 5 రోజుల ట్రైనింగ్ తోపాటు కులవృత్తి కిట్ కోసం రూ 15,000 ఇస్తారని, 5% వడ్డీ రేటుతో లక్ష రూపాయలు బ్యాంక్ రుణం ఇవ్వడం జరుగుతుంది అని,18 నెలల్లో రుణం చెల్లించాక 2లక్షలు రుణం మంజూరు చేస్తారని ఈ అవకాశాన్ని కుల వృత్తి దారులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరెడ్డి జితేందర్ రెడ్డి,బిక్షం,లాజర్,ప్రవీణ్,లక్ష్మమ్మ, పంచాయతీ కార్యదర్శులు జ్యోతి,అనూష, ఫీల్డ్ అసిస్టెంట్లు సైదులు,కోటయ్య,మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలి

తుంగతుర్తి ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి): పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాలోనే మండలానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చేందుకు ఉపాధ్యాయుల కృషి చేయాలని మండల నోడల్ అధికారి గురువయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు శ్రీ విద్యా భారతి హై స్కూల్,మేరీ మదర్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు అంతర్గత మార్కులకు సంబంధించిన దస్త్రాలను పరిశీలించి ఉపాధ్యాయులకు ప్రత్యేక సూచనలు చేశారు. విద్యాశాఖ నిర్దేశించిన ప్రకారం సంబంధిత సబ్జెక్టులలో మంచి మార్కులు సాధించేందుకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలన బృంద సభ్యులు గుజ్జ భాస్కర్. కృష్ణవేణి. సునీత తోపాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



మఠంపల్లి ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతిఫట: హుజూర్నగర్ మాజీ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ఆదేశాల మేరకు శనివారం మఠంపల్లి మండల కేంద్రంలోమాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి జన్మదినం సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలపటం జరిగింది.ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీ గద్దెనే ఎదిరించి ఆత్మగౌరవ పతాక ఎగరేసిన నాయకుడు,మన కేసీఆర్ అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మఠంపల్లి మాజీ సర్పంచ్,సీనియర్ నాయకులు,మన్నెం శ్రీనివాస్ రెడ్డి,ఎంపీపీ మూడవత్ పార్వతి కొండ నాయక్,జెడ్పిటిసి బానోతు జగన్ నాయక్ ,మండల పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య,సీనియర్ నాయకులు ఇస్లావత్ బాలాజీ నాయక్,పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,మండల బిఆర్ఎస్ నాయకులు,పలువురు పార్టీ అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# యాదాద్రి పవర్‌ప్లాంట్‌లో ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ చందనా దీప్తి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 17, ( ప్రజా జ్యోతి ): దామరచర్ల మండలంలోని వీర్లాపాలెం వద్ద నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుపై ఈ నెల 20వ తారీకున రెండోసారి నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాట్లను శనివారం జిల్లా ఎస్పీ చందన దీప్తి పరిశీలించారు. సుమారు 36 వేల కోట్ల రూపాయలతో నిర్మించనున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టుపై కేంద్ర పర్యావరణ, హరిత ట్రిబ్యునల్ కొన్ని అభ్యంతరాలను లేవనెత్తి పూర్తిస్థాయి అనుమతులు ఇవ్వాలంటే మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ ను నిర్వహించాలంటూ పేర్కొన్న నేపథ్యంలో ఈనెల 20వ తారీకున ప్రజాభిప్రాయ సేకరణ కోసం జెన్కో అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. థర్మల్ ప్రాజెక్ట్






నిర్మాణం కోసం విలువైన తమ భూములను కోల్పోయిన రైతులు కొందరు తమకు పరిహారం అందలేదంటూ, అనర్హులకు పరిహార అందజేశారంటూ గత కొన్ని ఏళ్లుగా అనేక ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా పూర్తిస్థాయి పరిహారం అందజేయాలంటూ ఆర్డిఓ కార్యాలయం చుట్టూ ఇంకా రైతులు తిరుగుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 20న జరిగే ప్రజాభిప్రాయ సేకరణలో తమ సమస్యలను, డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకు పోతామంటూ తాళ్ల వీరప్పగూడెం, వీర్లపాలెం, నరసాపురం, పుట్టలగడ్డ, శాంతినగర్ తదితర గ్రామాల ప్రజలు కొందరు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రజాభిప్రాయ సేకరణ సజావుగా సాగేందుకు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పకడ్బందీ చర్యలు చేపట్టేలా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ చందనా దీప్తి ప్రజాభిప్రాయ సేకరణలో పోలీసులు నిర్వహించాల్సిన విధివిధానాలపై అధికారులకు తగు సూచన చేసినట్లు సమాచారం. బారికేడ్ల ఏర్పాటు, ఎంతమంది సిబ్బందిని కేటాయించాలనే విషయాలతోపాటు, ఘర్షణలకు పాల్పడే వారిపై ముందస్తు చర్యలకు సిబ్బందిని ఆదేశించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, వై టి పి ఎస్ డిఎస్పి రవీందర్,సి ఐ కరుణాకర్,రూరల్ సీఐ వీరబాబు, ఎస్ టి ఎఫ్ అధికారులు, జెన్కో ఎస్ ఈ సమ్మయ్య, బుచ్చయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు



రామన్నపేట ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి: రామన్నపేట మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ అధినేతహాకల్వకుంట్ల చంద్రశేఖర రావుహాజన్మదిన సందర్భంగా సుభాష్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి హాస్పటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నబోయిన జ్యోతి బలరాం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ ,టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, ఎంపీటీసీ గొరిగి నరసింహ, నాయకులు బందెల రాములు, బొక్క మాధవరెడ్డి, బత్తుల వెంకన్న ,పున్న వెంకటేశం, ఎస్.కె చాంద్ ,సాల్వేరు అశోక్ కూనూరు, ముత్తయ్య, ఎండి ఇనాయత్, సల్ల సత్య ప్రకాష్ ,ముక్కామల సత్తయ్య, ముక్కామల నరేందర్ నోముల శంకర్ ఆవుల శ్రీధర్ గర్దాస్ విక్రమ్ ,బండ శ్రీనివాస్ రెడ్డి, ధర్నా భాస్కర్, గంగుల రాఘవరెడ్డి, జడ సంతోష్ ,మిర్యాల మల్లేశం, లవణం రాము, గోదాస్ ప్రవీణ్, అమరేందర్ రెడ్డి, బాసాని రాజు ,కల్లూరి నరేష్, నక్క నరేందర్ ,బీరం రాజిరెడ్డి ,జడల శాంతి,గంజి బాలమణి, చిప్పలపల్లి రవి ,అనంత చారి ,కోటమ్మ రవీందర్, చింటూ నరేష్ ,లింగస్వామి ,నరసింహ ,శీను, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీడ్కోలు సమావేశం



మోతె ఫిబ్రవరి 17( ప్రజాజ్యోతి): మోతె మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయంలో శనివారం 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ ఓ ధనలక్ష్మి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ఇలా మాట్లాడారు.. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా కృషి పట్టుదలతో పై చదువులు చదివి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తేవాలన్నారు అనంతరం విద్యార్థులకు మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు రజిని, ఎల్లమ్మ, శ్రీదేవీ,దేవి,మల్లీశ్వరి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన డిఎస్పి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 17, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ నూతన డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్ రాజు శనివారం వాడపల్లి పోలీస్ స్టేషన్ ను, సరిహద్దు చెక్ పోస్ట్ లను పరిశీలించారు. అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని, ఎలాంటి అక్రమ దందాలు ముఖ్యంగా పిడి ఎస్ బియ్యం, గంజాయి, మద్యం రవాణా జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలు పునరుద్ధరించాలని, సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. ఆయన వెంట రూరల్ సీఐ వీరబాబు, ఎస్సై ఇరుగు రవికుమార్,సిబ్బంది ఉన్నారు.





## పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం




నడిగూడెం ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి): పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం విద్యార్థులు పౌష్టికాహారం అన్ని రకాల పోషకాలతో కూడిన ఆహారాన్ని నిత్యం భుజించాలని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ బుస్సా సులోచన అన్నారు .శనివారం పాఠశాలలో నిర్వహించిన ఎగ్ డే వేడుకల్లో పాల్గొని మాట్లాడారు .రోజు తినే ఆహారంతో గుడ్డును తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కోడిగుడ్డులో కార్బోహైడ్రేట్స్ తో పాటు ప్రోటీన్స్ విటమిన్స్ ఉండే కూరగాయలను ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు అందరూ మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్డును భుజి స్తున్నట్లు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మి ,రజియా ,రమ్య, మల్లికా, వైదేహి ,హనీఫా ,ఉష ,వీరయ్య సైదులు ,హర్ష ,పాల్గొన్నారు. కోడిగుడ్డుతో విద్యార్థులు చేసిన పలు కృ త్యాలు ఆకట్టుకున్నాయి.

## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



నాంపల్లి,ఫిబ్రవరి,17(ప్రజాజ్యోతి):బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బీఆర్ఎస్ నాయకులు ఒకరికి ఒక్కరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ వల్లే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రము సిద్ధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు, ఏడుదొడ్ల ప్రభాకర్ రెడ్డి, కడారి శ్రీశైలం యాదవ్, నడింపల్లి యాదయ్య బొల్లంపల్లి వెంకటేశ్వర్లు, బాసిపాక రామన్న, నాంపల్లి యాదయ్య, రమావత్ రవి నాయక్, సఫావత్ సర్దార్ నాయక్ , బెల్లి సత్తయ్య, పాల్గొని కెసిఆర్ జన్మదినం సందర్భంగా క్రీడాకారులకు క్రికెట్ కిట్టు సామాగ్రి పంపిణీ చేశారు.



## యూత్ కాంగ్రెస్ ఇన్చార్జ్‌గా భాను ప్రకాష్

నాగారం ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి: నాగారం మండల యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ గా జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వల్లాల భాను ప్రకాష్ ని నియమించారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశాల మేరకు టి.వై.సీ.రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఇంచార్జ్ భువనగిరి పార్లమెంట్ వెలిమినేటి సురేష్,గణేష్ లు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పనుగంటి నర్సింహా రెడ్డి,మండల నాయకులు నాతి విరమళ్ళు,కాంత్,రవి, జాన్ వెస్లీ,అనిల్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## జాన్ పహాడ్ దర్గాలో ప్రత్యేక పూజలు చేసిన నాయకులు



పాలకవీడు, ఫిబ్రవరి 17( ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా కెసిఆర్ , పేరుమీద దర్గాలో ప్రత్యేక పూజ కార్యక్రమం చేయించడం జరిగింది. ప్రత్యేక పూజలో కెసిఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, బిఆర్ఎస్ పార్టీ దేశ రాజకీయాల్లోనూ ఎదురులేని శక్తిగా ఎదిగి,కేంద్రంలో కెసిఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, తెలంగాణలో మరల బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసే శక్తి ఇవ్వాలని దర్గాలో ప్రత్యేకత పూజలు చేయించారు. .ఈ పూజా కార్యక్రమంలో మండల నాయకులు రూపావత్ రమేష్ నాయక్,మండల సోషల్ మీడియా అధ్యక్షులు షేక్ మహబూబ్ అలీ, బాణావత రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆసుపత్రి సిబ్బందికి శిక్షణా కార్యక్రమం

**ప్రైవేట్ ఆస్పత్రులు ఫీజుల వివరాలు డిస్ప్లే ఏర్పాటు చేయాలి**
**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కొండలరావు**



మిర్యాలగూడ, ఫిబ్రవరి 17, (ప్రజాజ్యోతి): జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రుల సిబ్బందికి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండలరావు తెలిపారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని వైద్యం వికటించి బాలిక మృతి చెందిన సంఘటనకు సంబంధించి శ్రీ సాయి శ్రీనివాస ఆర్థో ఆస్పత్రిని సందర్శించారు. సంఘటనకు సంబంధించిన వివరాలను డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న సుమారు 670 ప్రవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. ప్రతి ఆసుపత్రిలో రోగులకు కనిపించేలా ఫీజుల వివరాలను డిస్ప్లే ఏర్పాటు చేయాలన్నారు. రోగుల వివరాలను కచ్చితంగా ఆన్ లైన్లో పొందుపరచాలని ఆదేశించారు. ప్రతి ఆసుపత్రి నుండి సెలెక్టెడ్ సిబ్బందికి జిల్లా కేంద్రం లో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం నిర్వహించే అనీమియా ( రక్తహీనత) పరీక్షలు విద్యార్థులకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న సుమారు 1.2 లక్షల విద్యార్థులకు గాను ఇప్పటికే సుమారు 56,000 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. త్వరలోనే నులిపురుగుల నివారణ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ ప్రైవేట్ ఆస్పత్రులపై వస్తున్న పలు రకాల ఫిర్యాదులపై త్వరలోనే క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి కట్టడి చేస్తామన్నారు. ఆయన వెంట జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కేసా రవి ఉన్నారు.

# తిరుమలగిరికి జూనియర్ కళాశాల మంజూరు పట్ల హర్షం

**ఎమ్మెల్యే సామెల్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు**





తిరుమలగిరి ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) : తిరుమలగిరి మండలానికి జూనియర్ కళాశాల మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం నాడు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తావద్దతుంగతుర్తిశాసనసభ్యులు మందుల సామేల్ చిత్రపటానికి పాలాభిషేకంచేశారు.ఈసందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజ్ నరేష్ . దారవత్ జిమ్మి లాల్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గా ఎన్నికైన 70 రోజుల్లోనే ముఖ్యమంత్రి తోటి కొట్లాడి కళాశాల మంజూరు చేయడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే ఈ ప్రాంత అభివృద్ధి పట్ల చిత్తశుద్ధితో పనిచేయడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. తుంగతుర్తి లో ప్రజా పాలన కొనసాగుతుందని భవిష్యత్తులో సామెల్ నాయకత్వంలో నియోజకవర్గ%శీ% అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆశాభావ%శీ% వ్యక్తం చేశారు. తిరుమలగిరిలో కళాశాల కోసం గత 30 సంవత్సరాలుగా విద్యార్థి సంఘాలతో పాటు వివిధ రాజకీయ పార్టీలు వారు ఎన్నో ఉద్యమాలు చేసిన కళాశాల మంజూరు కాలేదని వారన్నారు కానీ నేడు తుంగతుర్తి శాసన సభ్యులుగా అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన మందుల సామెల్ తనదైన శైలిలో అసెంబ్లీలో మాట్లాడి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పించి కళాశాల మంజూరు చేయించడం చాలా హర్షి0చదగ్గ విషయమని అన్నారు ఈ ప్రాంత ప్రజల కల నెరవేరిందని వారన్నారు , ఈ కార్య క్రమం లో మాజీ మార్కెట్ చైర్మన్ మూల అశోక్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకేపల్లి కొండల్ రెడ్డి గంట అమరేందర్ రెడ్డి మూల రవీందర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ సుంకరి జనార్ధన్ జిల్లా ఎస్టీ సెల్ నాయకులు గుగులోతు రాజు మండల ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ ప్రేమ్ ప్రసాద్ మండల కాంగ్రెస్ నాయకులు కందుకూరు లక్ష్మయ్య, బర్ల సోమనర్సయ్య రాములు నాయక్ తిరుమని యాదగిరి సర్పంచ్ రామోజీ , ప్రేమ్ ప్రసాద్ కౌన్సిలర్ బత్తుల శ్రీను గిలకత్తుల రాము ప్రియులత గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జి లింగన్న నాయిని కృష్ణ దాచేపల్లి శ్రీను భానోత్ భాస్కర్ గుగులోతు సుధాకర్ కోపరేటివ్ డైరెక్టర్ కృష్ణ నాయక్ పట్టణ కాంగ్రెస్ నాయకులు కందుకూరు రమేష్ పానుగంటి గణేష్ గడ్డి దిలీప్ హిరు నాయక్ మాసంపల్లి మోహన్ రాము నాయక్ మోహన్ నాయక్ ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు కుమార్ నాయక్ పలువురు పాల్గొన్నారు

# ఘనంగా కేసీఆర్ 70వ పుట్టిన రోజు వేడుకలు



మునగాల ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి): బిఆర్ఎస్ పార్టీ అధినేత , తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రజాసేవలో కొనసాగాలని మునగాల టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ అన్నారు.శనివారం మునగాల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో ఉద్యమ నాయకులకు,తెలంగాణ రాష్ట్ర సాధకులు,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా స్థానిక నాయకులు కార్యకర్తలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కెసిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తోగరు రమేష్ మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమైందని అన్నారు, దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిన ఘనత కేసీఆర్ కి దక్కుతుందని కొనియాడారు. కెసిఆర్ నిరాహార దీక్ష ఫలితంగానే, పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని గుర్తు చేశారు. విద్య వైద్యం వ్యవసాయం ఇలా అనేక రంగాలలో దేశంలోనే అగ్ర పథాన తెలంగాణ నిలిచిందని అన్నారు. దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగిందని,పట్టణాలు అభివృద్ధి సాదించాయని అన్నారు. కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో, ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్ మాజీ జెడ్పిటిసి కోల ఉపేందర్,బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు కుప్పిరెడ్డి నవీన్ రెడ్డి, నల్లపాటి నాగరాజు, లక్య నాయక్, కొంపెల్లి వీరబాబు, గడ్డం లక్ష్మీనారాయణ, నాగబాబు, ఎల్ పి రామయ్య,పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణ

రాజపేట, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి): ఫిబ్రవరి 28న నిర్వహించుకోబోయే జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫిజికల్ సైన్స్ ఫోరం, బయోలాజికల్ సైన్స్ ఫోరం సంయుక్తంగా మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ శనివారం రాజపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కు హాజరు కావడం



ద్వారా వారిలో మరింత ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తార్కిక ఆలోచన అలబడుతుందని మరిన్ని కాంపిటేటివ్ ఎగ్జామ్స్ లో పాల్గొంటూ విద్యార్థులు రాణించాలని కోరారు. అనంతరం నిర్వహించిన సైన్స్ టెస్టులో మండలంలోని వివిధ పాఠశాలల నుంచి 8, 9వ తరగతులకు కు చెందిన ఇద్దరు విద్యార్థులు చొప్పున పాల్గొనడం జరిగింది.

ఈ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతి కొన్నె రుషిత, 8వ తరగతి జడ్పీహెచ్ఎస్ రాజపేట, ద్వితీయ బహుమతి నల్ల శ్రావణి,9వ తరగతి జెడ్పిహెచ్ఎస్ బేగంపేట్.అందుకున్నారు. విరు భువనగిరిలో నిర్వహించబోయే జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ కి ఎంపికైనట్లు నిర్వాహకులు దుడుకు జానయ్య, బాశెట్టి విష్ణు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు సంజీవులు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ చారి, నరసింహ చారి, రాజు, నాగేశ్వరరావు, హాసినోద్దీన్ నిరంజని, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవానికి హాజరైన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



పెద్దవూర ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి)మండలంలోని ,పెద్దగూడెం గ్రామంలో ఆదిశంకర జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఉత్సవాలు చేయడం వలన ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లుతారని ముందు తరాలకు ఒక బాసటగా నిలుస్తారని కమిటీ సభ్యులను కొనియాడారు. అదేవిధంగా హిందూ ఆచార వ్యవహారాలు ప్రతి ఒక్కరూ పాటించడం వలన ఉన్నతంగా జీవించవచ్చని తెలిపారు.ప్రతి ఒక్కరూ భక్తి భావంతో, మనస్సు, బుద్ధితో పూజలు నిర్వహించడం గర్వించదగ్గ విషయం అని అన్నారు.వీరితో పాటు ఈ కార్యక్రమంలో పెద్దగూడెం సర్పంచ్ కున్ రెడ్డి మల్లారెడ్డి,పెద్దవూర ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు ఈదా వెంకటేష్, గుర్రం నాగలక్ష్మి, గుర్రం శంకర్,పిడిగం రామకృష్ణ,చెవుల శివ,చందా శివ కృష్ణారెడ్డి,ఉడుతూరి శ్యాం సుందర్ రెడ్డి, కున్ రెడ్డి రాంరెడ్డి,చందా జాన్ రెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి,అల్లుల యశ్వంత్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు

## కెసిఆర్ ఆరోగ్యంగా ఉండాలని శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

## పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లకు పంపిణీ

చిట్యాల పిబ్రవరి 17(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండల కేంద్రంలో పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ పుట్టినరోజు సందర్భంగా మలిదశ తెలంగాణ ఉద్యమనేత, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో చిట్యాల పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు కలకాలం హాయిగా జీవిస్తూ ప్రజాసేవలో తెలంగాణ ప్రజల అభివృద్ధికై ప్రతినిత్యం సేవలందించాలని కోరుకున్నారు. చిట్యాల మండల కేంద్రంలో కెసిఆర్



పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు గోధుమ గడ్డ జలంధర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య గౌడ్ తో కలిసి కేక్ కట్ చేసి పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో పల్లపు బుద్ధుడు రూపని యాదయ్య తో కలిసి పండ్ల పంపిణీ చేయడం జరిగింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఎన్నో పోరాటాలు చేసి మన ప్రాంత అభివృద్ధికై కొట్లాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో చేసుకోవాలని ఆనందంగా జీవితం గడుపుతూ తెలంగాణ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై తన వంతు సహాయ సహకారాలు అందించాలని, ఈ ప్రాంత అభివృద్ధికై ఎల్లవేళలా కెసిఆర్ సహాయ సహకారాలు ఉండాలని ఆశించారు. ఈ



కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమ సీనియర్ నాయకులు గోపగోని నరసింహ గౌడ్, యువజన నాయకులు బొలుగూరి సైదులు, బోయ స్వామి, మాధగోని రామకృష్ణన్ నరేష్, రాచమల్ల నరేష్ చిక్కుడు సందీప్, రూపాని నరసింహ, నగేష్, వెంకన్న, శ్రీను, మల్లేష్, దిలీప్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ కనెక్షన్ నెంబర్‌కు ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలి

## ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ

నాంపల్లి,ఫిబ్రవరి,17(ప్రజాజ్యోతి):ఆధార్ కార్డు ఉన్న వారికే గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు అందుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. విద్యుత్ కలెక్షన్ నంబర్ లబ్ధిదారుల ఆధార్ తో అనుసంధానం చేయనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకోసం ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు తెలిసింది. ఆధార్ లేకపోతే వెంటనే నమోదు చేయించుకోవాలని సూచించింది. ఐడెంటిఫికేషన్ చేసే సమయంలో ఆధార్ ఎన్రోల్మెంట్ నంబర్ చూపించాల్సి ఉంటుందని పేర్కొన్నది. శాశ్వత ఆధార్ నెంబర్ వచ్చేవరకు ఆధార్ ఎన్రోల్మెంట్ నంబర్ తో పాటు ఫోటో ఉన్న బ్యాంకు పాస్ బుక్, పాన్ కార్డు,పాస్పోర్ట్, రేషన్ కార్డు, ఓటరు ఐడి, ఉపాధి హామీ పథకం కార్డులు, కిసాన్ పాసుబుక్, డ్రైవింగ్ లైసెన్స్ లేదా గెజిటెడ్ అధికారి సంతకం చేసిన ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నది. ఐడెంటిఫికేషన్ సమయంలో వేలిముద్రలు తీసుకుంటారని ,బయోమెట్రిక్ పనిచేయకపోతే ఐరిస్ ద్వారా ప్రయత్నిస్తారని,అది కూడా పని చేయని పక్షంలో ఓటీపీ ద్వారా ఐడెంటిఫికేషన్ చేస్తారని, అదీ కాకపోతే ఆధార్ ధ్రువీకరణ పత్రం తీసుకుంటారని నల్లగొండ జిల్లా సోషల్ మీడియా సభ్యులు ముదిగొండ సైదయ్య ఒక ప్రకటనలో తెలిపారు..

# నెమిల ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



రాజాపేట, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి) : రాజాపేట మండలంలోని నెమిల ఉన్నత పాఠశాలలో శనివారం స్వ పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.పలు హోదాల్లో విద్యార్థులు అధికారులు రాజకీయ నాయకుల వేషధారణలో అలరించారు.

అనంతరం మధ్యాహ్నం ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభాపాటవాలను కొనియాడారు. ఉపాధ్యాయులు భారతి, ప్రసూనకుమారి, శ్రీమతి, బుగ్గారెడ్డి , హస్నుద్దీన్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా ఎం.యమున కలెక్టర్ గా కే. శ్రావణి డీఈవోగా బి. శ్రావణి ఎమ్మెల్యేగా బి. స్రవంతి సర్పంచిగా పి.లక్ష్మి డాక్టర్ గా పి. పూజ పాల్గొన్నారు. ఉపాధ్యాయులుగా ఎం శ్రీవాణి, కావ్య శ్రీ, భవ్య శ్రీ, భాను శ్రీ, అఖిల, ఫాతిమా, కల్పన ,శ్వేత, అజయ్ కుమార్, భాను ప్రసాద్, అజయ్ పృథ్వి, సిరి చందన, వైష్ణవి, శిరీష , కార్తీక్, రంజిత్ మొదలగు వారు పాల్గొన్నారు. నర్సుగా పూజిత, గన్మెన్ గా సమీర్ ,భాను ,గణేష్, మధుసూదన్, పిఏగా జస్వంతి, అటెండర్ గా అఖిల్ పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రధానం అందజేశారు.



# రఘునాథపురంలో మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు

రాజాపేట, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) : తెలంగాణ జాతిపిత ఉద్యమకారులు భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ, పుట్టినరోజును పురస్కరించుకొని శనివారం రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షుడు కొండం రాజు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు . పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి వృద్ధులకు పారిశుద్ధ ఉద్యోగులకు పండ్ల పంపిణీ చేసారు . ఈ కార్యక్రమంలో రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం చావు నోట్లో తలకాయ పెట్టి అప్పటి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ సాధించిన ఘనత కెసిఆర్ దేనన్నారు. రాష్ట్రానికి దశాబ్ద కాలం పాటు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి కేసీఆర్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉంచారని జాతి ఎన్నడూ కూడా మరిచిపోదని 100 సంవత్సరాల పాటు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నరన్నారు . ఈ కార్యక్రమంలో గుర్రం సిద్ధిరాములు , రామిండ్ల నరేందర్, మాజీ ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్ , పాల సంఘం చైర్మన్ బత్తిని పరుశురాములు గౌడ్ , సీనియర్ నాయకులు కటకం వెంకటేష్ , కానుగంటి శ్రీనివాస్ రెడ్డి ,నల్ల అశోక్ ,భోగ రాజు , కలకుంట్ల పోచయ్య ,చెన్న నర్సింగరావు ,కటకం చిన్న వెంకటేశం, కటకం నాగభూషణం, కుందనపల్లి నరసింహులు, యువజన నాయకులు కటకం స్వామి ,బత్యం సిద్ధిరాములు, కలకుంట్ల కర్ణాకర్, డొంకెన మహేందర్, పులి నవీన్ ,ఎర్ర శ్రీశైలం, తుంగ అక్షయ్, నీల మహేందర్ ,మిట్ట కార్తీక్ గౌడ్ ,బొట్టు భాను కటకం పృథ్వి రాజు ,తండ వెంకటేష్ గౌడ్ ,తండ సిద్ధులు, కలకుంట్ల భాను ,కర్రె కిషన్ ,గొర్రెంకల ఉపేందర్ ,సాయి, సంగిశెట్టి అనిల్, రాచమల్ల మల్లికార్జున్, తుంగ స్వామి ,ఎండి అఫ్రోజ్ ,బొట్టు శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పంపిణీ బియ్యం పట్టివేత

గరిడేపల్లి ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి): ప్రజా పంపిణీ బియ్యం పోలీసులు పట్టుకున్న సంఘటన శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో జరిగింది. స్థానిక ఎస్ఐ ఈ. సైదులు తెలిపిన వివరాల ప్రకారం సర్వారం నుంచి అబ్బిరెడ్డి గూడెం క్రాస్ రోడ్డు మీదుగా పిడిఎస్ బియ్యం తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు వాహనాలు తనిఖీ చేశామని, ఈ క్రమంలో ఒక వాహనం అనుమానస్పదంగా రాగా అట్టి వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో దాదాపు 20క్వింటాళ్ళ బియ్యం ఉంది. దీంతో ఆయా వాహనాన్ని పట్టుబడి చేసి డ్రైవర్ ని విచారించగా పెన్ పహాడ్ మండలం నాగుల పాటి అన్నారం గ్రామానికి చెందిన చిలక రాజు రాంబాబు గత కొన్నేళు ్లగా పిండిప్రోలు పర్వతాలు వద్ద పిడిఎస్ బియ్యం రవాణా చేసే వాహనానికి డ్రైవర్ గా పని చేస్తున్నాడు.తన యజమాని ఆదేశానుసారం గుగులోతు రాము అనే వ్యక్తి కలిశాడని, అతను సర్వారం తో పాటు చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి తక్కువ రేటుకు కొని పిండిప్రోలు పర్వతాలుకు విక్రయిస్తుంటాడు. ఎప్పటిలాగానే ఈ రోజు గూగులోతు రాము పిడిఎస్ బియ్యం లోడ్ చేయించగా, అట్టి వాహనాన్ని మిర్యాలగూడ కు తరలిస్తుండగా పట్టుబడి చేశామని యస్ ఐ తెలిపాడు.



# మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు

భువనగిరి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి ): తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా ప్రిన్స్ చౌరస్తా వద్ద మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల మధ్య కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి అనంతరం ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో పండ్లు మరియు,బ్రెడ్ పంపిని కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అపర భగీరదుడు ఇంటింటికి నల్ల నీళ్లు ఇచ్చి అనేక సంక్షేమ పథకాలు అందించి ప్రజల గుండెల్లో నిలిచిన కెసిఆర్ అష్ట ఐశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో



నిండు నూరేళ్లు సదా వర్ధిల్లాలని ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు జడల అమరేందర్ గౌడ్, కొలుపుల,అమరేందర్, ఎన్నబోయిన,ఆంజనేయులు గో



మారి సుధాకర్ రెడ్డి జితేందర్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,పట్టన అధ్యక్ష కార్యదర్శి ఏవి కిరణ్ కుమార్,రచ్చ శ్రీనివాస్ రెడ్డి బబ్లు,కాజమ్,అమిర్ అలీ ఇక్బాల్,చౌదరి,నయీమ్ అంజద్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార కేంద్రంగా మారిన చిన్న మేడారం జాతర నిర్వహణపై విచారణ

**టెండర్లు అన్నీ రద్దు చేయాలని అడిషనల్ కలెక్టర్‌కు నివేదిక**

**కనీస వసతులు లేవంటూ అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు**





రాజాపేట ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) రాజపేట మండలంలోని చిన్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణపై శనివారం అధికారులు విచారణ జరిపారు. పత్రికలలో వచ్చిన వార్తలకు అడిషనల్ కలెక్టర్ స్పందించి పూర్తిస్థాయి విచారణ జరిపి నివేదికను వెంటనే సమర్పించాలని రాజపేట మండల ఎం పి ఓ దినకర్ కు ఆదేశాలు జారీ చేయడంతో, జాతర గద్దెల వద్ద కమిటీ సభ్యులతో విచారణ జరిపారు. పూర్తిస్థాయిలో వివరాలు సేకరించారు. దాదాపు అన్ని విభాగాలలో టెండర్లు వేయడంతోపాటు, మద్యం విక్రయం, అమ్మవార్ల దర్శనం కోసం భక్తులు టికెట్టు కొనాలని నిబంధన కూడా విచారణలో తేలింది. జాతరలో కనీస వసతులు లేకపోవడం, కేవలం లాభాలు ధనార్జన కోసమే 11 కుటుంబాల ట్రస్టు సభ్యులు జాతరను కొనసాగించడం చేస్తున్నట్లు విచారణలో తెలుసుకోవడంతో సదురు ఎంపీవో కూడా అసహనం వ్యక్తం చేశారు. చిన్న మేడారం జాతరను దేవాదాయ శాఖ పరిధిలో కలపాలని నిర్వాహకులు ఎంపీ ఓ కు తెలిపారు. పూర్తిస్థాయి టెండర్లు రద్దు చేయాలనీ, కనీస వసతులు కూడా జాతరలో లేవని అడిషనల్ కలెక్టర్ కు పంపే నివేదికలో పేర్కొనునున్నట్లు ఎంపీవో చెప్పారు. సామాన్య పేద భక్తులకు ఆర్థిక భారం మోపకుండా జాతర ఉండాలంటూ భక్తులు తెలిపారు.



## జాల మైసమ్మ తల్లి పౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం

రాజాపేట, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి): రాజాపేట మండలంలోని జాల గ్రామానికి చెందిన బర్మ సిద్ధమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందింది విషయం తెలుసుకున్న గ్రామస్తులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ ద్వారా ఎనిమిది వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, బిజెపి మండలాధ్యక్షుడు కాయితి బాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంధమల్ల నరసింహులు, నాయకులు కొండ మహేందర్ రెడ్డి, ఠాకూర్ బీకాంసింగ్, పున్ రాజ్ సింగ్, కొన్యాల పరమేశ్వర్ రెడ్డి, కోటగిరి బాలాచారి, పారుపల్లి సంజీవరెడ్డి, మునిగంటి వెంకటేష్, కొల్లూరి చంద్రయ్య, దొబ్బల గణేష్, గుర్రాల బాల కనకయ్య పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి మహిళా మృతి



అడ్డ గూడూరు ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి న్యూస్: అడ్డగూడూర్ మండల కేంద్రంలో శనివారం రోజున ధర్మారం గ్రామానికి చెందిన కప్పల నర్సమ్మ భర్త యాదయ్య వయస్సు 40 సంవత్సరాలు,కులం గౌడ్ ఇతనికి, పిల్లలు ఇద్దరు కూమార్తెలు ఒక కుమారుడు, ప్రస్తుతం హైదరాబాద్లో గత రెండు సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు.నేడు హైదరాబాద్ నుండి వచ్చి రాగానే అడ్డగూడూర్ మండల కేంద్రం శివారులో చెరువుకు వెళ్ళే దారిలో రోడ్డు ప్రక్కన చనిపోయి ఉన్న మృతదేహాన్ని అటుగా వెళ్తున్న బాటసారులు స్థానిక పోలీస్ స్టేషన్ వారికి తెలియజేయడంతో వెంటనే అడ్డగూడూర్ యస్ఐ నాగరాజు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా చేసి కుటుంబ సభ్యుల గ్రామస్థుల సహాకారంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది బంధువుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్టు ఎస్.ఐ డి.నాగరాజు తెలిపారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుక



చిలుకూరు మండలం ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి: మండల కేంద్రం చిలుకూరు గ్రంథాలయం ఆవరణంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఅర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఅర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఅర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బెల్లంకొండ రమణ నాగయ్య, డీఎల్డీఏ డైరెక్టర్ కస్తూరి నర్సయ్య, మాజీ ఎంపీపీ కొండ అన్నపూర్ణ, గ్రంథాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ అంబాల వెంకటీ, పార్టీ నాయకులు షేక్ పాషా, ఉపేందర్, నర్సయ్య, వెంకయ్య, లింగరాజు, శ్రీను, నరసింహారావు, అనిల్, వీరబాబు, సిద్దెల పిచ్చయ్య, ప్రభాకర్ తదతరులు పాల్గొన్నారు

## ఆంధ్రా కు తరలిస్తున్న 30 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం, వాహనం పట్టివేత

మిర్యాలగూడ, ఫిబ్రవరి 17, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలంలో శనివారం తెల్లవారుజామున ఆంధ్రకు అక్రమంగా పి డి ఎస్ బియాన్ని రవాణా చేస్తున్న వాహనాన్ని పోలీసులు వెంటాడి పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం తెల్లవారుజామున నార్కట్పల్లి- అద్దంకి రహదారిపై గస్తీ నిర్వహిస్తున్న పోలీసులకు అనుమానాస్పదంగా వాహనం కనిపించడంతో వాహనాన్ని నిలిపివేయాలంటూ కోరినప్పటికీ, డ్రైవర్ వాహనాన్ని అదే స్పీడ్ తో పారిపోయేందుకు ప్రయత్నించగా వెంటాడిన పోలీసులు వాడపల్లి శివారు ప్రాంతంలో వాహనాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించగా, కదులుతున్న వాహనం నుండి డ్రైవరు కిందకు దూకి పారిపోయాడు. తమ పైకి దూసుకు వస్తున్న వాహనాన్ని తప్పించుకునేందుకు పోలీసులు పక్కకు జరగగా సమీపంలోని చెట్టును ఢీకొని వాహనం నిలిచిపోయిందని సమాచారం. ఈ వాహనం మిర్యాలగూడ మండలంలోని రాయినిపాలెం గ్రామానికి చెందిన బొలెరో వాహనంగా తెలిసింది.అందులోని 30 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యాన్ని, వాహనాన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఇరుగు రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతామని, నేరస్థులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.



## కార్యదర్శి సంతకం ఫోర్జరీ కేసులో మాజీ ఉప సర్పంచ్ అరెస్ట్

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 17, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ సంతకం ఫోర్జరీ కేసులో మాజీ ఉపసర్పంచ్ ఉప్పరగొని సంజీవ, మరో వ్యక్తి ఏపూరి శివయ్యలను శనివారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై రాఘవేందర్ గౌడ్ తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి పన్ను వసూలు రసీదులను, ముద్రలను దొంగలించడం, ధ్రువీకరణ పత్రం తయారుచేసి పంచాయతీ కార్యదర్శి నరేష్ సంతకాన్ని ఫోర్జరీ చేయడం వంటి నేరాలకు వీరిద్దరూ పాల్పడినట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్టు చేసి జైలుకు పంపినట్లు ఎస్సై వివరించారు.

## మాజీ సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 17, (ప్రజాజ్యోతి) : మాజీ సీఎం కేసీఆర్ 70 వ జన్మదిన వేడుకలను సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శనివారం బిఆర్ఎస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కేకును కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు చిలువేరు లారీ బిక్షం, నాయకులు తెలంగాణ బిక్షం, వడ్డేపల్లి రాములు,



ఏర్పుల అంజమ్మ, పాలకూర సతీష్, చింతకింద ఉష, రాచకొండ గిరి, కొప్పు సత్యనారాయణ, ఎడ్ల సత్తయ్య, ఉప్పల శ్రీను, ఉప్పల అంజయ్య, ఎర్రల వసంత, నరసింహ నాయక్ ,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బెండ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జ్యోతి రావ్ పూలేకు పాలాభిషేకం

భువనగిరి ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి): అసెంబ్లీలో కులగనన చేపట్టాలని తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబిసి కో ఆర్డినేటర్ బెండ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జ్యోతి రావు పూలేకు పాలాభిషేకం చేసి పూల మాల వేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు, బీసీ,సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర మంత్రివర్గం ఎమ్మెల్యేలు భువనగిరి ఎమ్మెల్యే కుంభం కు కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర ఓబీసీ కో ఆర్డినేటర్ బెండ శ్రీకాంత్,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అదేవిధంగా మన రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ప్రజల మద్దతుతో ప్రజా సంక్షేమానికి బాటలు వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు బిసుకుంట్ల సత్యనారాయణ గారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఓబీసీ నాయకులు గాజుల కుమార్ ఎండి మజహర్.పార్వతి మల్లేశంయువజన కాంగ్రెస్ నాయకులు ఎడమ ప్రవీణ్. ఎండి ఫసిఒద్దిన్.రత్న రాజశేఖర్.సాల్వేరు ఉపేందర్ చల్లా కిషోర్.భాష బోయిన మల్లేష్ యాదవ్.తాడూరి బాలరాజ్ తాడూరి నరసింహ కానుగంటి ప్రేమ్ కుమార్. సాయి కుమార్.శివ తదితరులు పాల్గొన్నారు



## ఫోర్జరీ సంతకాలకు పాల్పడిన మాజీ ఉపసర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలి

**రాస్తారోకో చేసిన బిఆర్ఎస్**



సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 17, (ప్రజాజ్యోతి) : గ్రామపంచాయతీ కార్యదర్శి సంతకాలను ఫోర్జరీలు చేస్తూ తప్పుడు దృవపత్రాలను సృష్టించి ప్రజలను మోసం చేస్తున్న మాజీ కాంగ్రెస్ ఉప్పరగొని సంజీవ పై కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య డిమాండ్ చేశారు. శనివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కథల లక్ష్మయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీలోని పన్నుల రసీదులను, పంచాయతీ ముద్రలను, లెటర్ ప్యాడ్ లను దొంగిలించి నేరాలకు పాల్పడ్డాడని విమర్శించారు. దొంగిలించిన పంచాయతీ రసీదులతో తప్పుడు ద్రోపత్రాలను సృష్టించి ఏకంగా పంచాయతీ కార్యదర్శి సంతకాలనే ఫోర్జరీలు చేసిన ఉప్పరగొని సంజీవ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ఇలాంటి తప్పుడు ధ్రుపత్రాలను సృష్టించి రిజిస్ట్రేషన్ లను చేయించిన వారి నుంచి భూములను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లారీ బిక్షం, తెలంగాణ బిక్షం, ఏర్పుల అంజమ్మ, వడ్డేపల్లి రాములు, పాలకుల సతీష్, చింతకింది ఉష, రాచకొండ గిరి, కొప్పు సత్యం, ఎడ్ల సత్తయ్య, ఉప్పల శీను, చిలువేరు బుగ్గ రాములు, ఉప్పల అంజయ్య, నరసింహ ,వసంత తదితరులు పాల్గొన్నారు.

## సుధీర్ రెడ్డిని కలిసిన తిరుమలగిరి మండల నాయకులు

తిరుమలగిరి ఫిబ్రవరి 17( ప్రజా జ్యోతి) : తిరుమలగిరి మున్సిపాలిటీ నివాసి టిపిసిసి అధికార ప్రతినిధి సంకేపల్లి సుధీర్ రెడ్డి స్టేట్ ఫైనాన్స్ కమిటీ సభ్యునిగా ఎంపికైన సందర్భంగా హైదరాబాదులోని వారి స్వగృహంలో



పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసినతిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సొజు నరేష్ మాజీ వైస్ ఎంపీపీ సుంకరి జనార్దన్ కౌన్సిలర్ బత్తుల శ్రీను కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఖలీ%శీ% పాషా రాము గౌడ్ చాగంటి రాములు పందిరి శ్రీనివాస్ కస్తూరి ప్రభాకర్ సంకిపల్లి రాజిరెడ్డి మాసంపల్లి మోహన్ రషీద్ సతీష్ శు భాకాంక్షలు తెలియజేశారు.

# కుల గణన చేస్తాం అని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్.**

మునగాల ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి): అసెంబ్లీ లో బీసీల తో పాటు ఎస్సీ ఎస్టీ కులాల జనాభా లెక్కించేందుకు ఇంటింటి సర్వే తీర్మానం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి బీసీ విద్యార్థి సంఘం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్ కులగణనతోనే సామాజిక న్యాయం జరుగుతుంది అసమానతలు లేని సమాజం కోసం కులగణనే ప్రధాన లక్ష్యం అంటున్న బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్. 1932లో జరిగిన కులగననే ఇప్పటికి అమలుఅవుతుంది

దీనివలన బీసీలు ఎస్సీ ఎస్టీలు .ఆర్థిక, విద్య, ఉద్యోగ రాజకీయ , వ్యాపార రంగాలలో చాలా. నష్టపోయారు నిన్న జరిగిన అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ,ఎస్సీ ఎస్టీల కులగణన తీర్మానంపై ఆమోదం చేయడం వలన.తెలంగాణా రాష్ట్రం లో బీసీలు ,ఎస్సీ ,ఎస్టీలు ఎదుర్కొంటున్న బడుగు, బలహీన వర్గాల సమస్యలు, బీసీల కోసం దేశ వ్యాప్తంగా అమలు చేయాల్సిన సంక్షేమ పథకాలను, ఓబీసీలకు రిజర్వేషన్లు తదితర విషయాలపై చర్చించి, కులగణన చేయడంవలన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ రాజకీయ రంగాలలో సంపూర్ణ ఫలాలు లభ్యమవుతాయని అప్పుడే సామాజిక కులాల పరిస్థితులను తెలుసుకొని తద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయవచ్చని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్ అన్నారు.ఓబీసీ జాబితాలో లేక పోవటం వల్ల బీసీ కులాలకు చెందిన పేద విద్యార్థులు జాతీయ స్థాయిలో విద్య, ఉద్యోగ పరంగా రిజర్వేషన్లు కోల్పోతున్నారని జాతీయ బీసీ కమిషన్ కులాలపై మరికొన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలలోని స్థితిగతులపై లోతుగా అధ్యయనం చేసి మంచి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీలు కులాలుగా గుర్తింపు ఉన్న అన్ని కులాలను పరిశీలించి వాటన్నింటిని పరిగణలోకి తీసుకొని



రిజర్వేషన్లు వర్గీకరణ చేస్తేనే అందరికీ న్యాయం జరుగుతుందని కోరారు. ప్రస్తుతం దేశంలో బీసీ జాబితాలో ఉన్న కులాల కంటే అగ్రవర్ణాలలో ఉన్న కులాలకే విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు దక్కుతున్నాయని, బీసీలకు మాత్రం సమాన అవకాశాలు లేక తీవ్రంగా నష్టపోతున్నారని సుధాకర్ గౌడ్. తెలిపారు. దేశంలో జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లను 27 నుంచి 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణల రాష్ట్రంలో మొదటిసారిగా నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల కులగనన చేస్తానని. స్థానిక ఎలక్షన్లో 40 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తానని అనడం పట్ల బీసీ విద్యార్థి సంఘం తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని సుధాకర్ గౌడ్ తెలిపారు.అసెంబ్లీ లో బీసీల తో పాటు ఎస్సీ ఎస్టీ కులాల జనాభా లెక్కించేందుకు ఇంటింటి సర్వే తీర్మానం ప్రవేశపెట్టిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలు కోరిన విధంగా హాస్పటల్ నిర్మాణానికి చర్యలు

**ప్రజాభిప్రాయాలు యధాతథంగా పర్యావరణ శాఖకు పంపుదాం**

**మైనింగ్ విస్తరణకు ఎక్కువగా మంది తమ ఆమోదం**

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి): హుజూర్నగర్ నియోజకవర్గంలోని సాగర్ సిమెంట్ పరిశ్రమ మైనింగ్ విస్తరణ కొరకు శనివారం జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అధ్యక్షతన ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు.326.58 హెక్టార్లు విస్తరణ చేపట్టనున్నారని.ఈ ప్రజాభిప్రాయ సేకరణలో మాట్లాడిన వారు ఎక్కువగా విద్య,వైద్యం పట్ల ఎక్కువగా దృష్టి సారించాలన్నారు, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు, సాగర్ సిమెంట్స్ నందు పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు, పర్యావరణ పరిరక్షణ కొరకు విరివిగా మొక్కలు నాటాలని వారు కోరారని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజాభిప్రాయ సేకరణలో 56 మంది తమ అభిప్రాయాలను తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాభిప్రాయంలో ప్రజలు వ్యక్తపరిచిన విషయాలు లైవ్ రికార్డు చేయడం జరిగిందని వాటన్నింటిని యధాతథంగా పర్యావరణ శాఖకు పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ప్రజలు ఎక్కువగా వైద్యం గురించి అడిగారని తప్పకుండా పరిశ్రమల వారితో మాట్లాడి ఆస్పటల్ నిర్మించి క్యాన్సర్ గుండె సంబంధించిన వ్యాధులకు డాక్టర్లను ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు.పర్యావరణ శాఖ అధికారులు రెవెన్యూ సిబ్బంది జాయింట్ గా పరిశ్రమల పరిధిలోని గ్రామాలను గుర్తించి రెడ్ జోన్,గ్రీన్ జోన్లుగా గుర్తించాలన్నారు. సి ఎస్ ఆర్ నిధుల తో చేసిన పనుల యొక్క సూచికలను ఏర్పాటు చేయాలన్నారు.భూ సమస్యల పట్ల పరిష్కార భావంతో మెలగాలన్నారు.పెదవీడుకు చెందిన రైతులు 12 మంది హైకోర్టులో పిటిషన్ వేశారని వారిని నేరుగా ప్రజాభిప్రాయ సేకరణకు పిలిచిన అందుబాటులో రాలేదన్నారు. వారు అవసరమైతే రాతపూర్వకంగా అందించవచ్చన్నారు.పరిశ్రమ తరపున ప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రజలు తెలిపిన విధంగా అధికారులు సూచించిన మేరకు విద్య, వైద్యం, ఉపాధి కొరకు ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు.పరిశ్రమల వల్ల ప్రజలకు ఎలాంటి హాని జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని ఉవారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎఫ్వో సతీష్ కుమార్ ,ఆర్డీవో హుజూర్నగర్ జగదీశ్ రెడ్డి, పర్యావరణ శాఖ ఈఈ సురేష్ బాబు,తాసిల్దార్ మంగ,పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభంను కలిసిన టై అండ్ డై అసోసియేషన్ బృందం

**చేనేత వస్త్ర వ్యాపారస్తుల అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి**

**టై అండ్ డై అసోసియేషన్ బృందం లవకుమార్**



భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి): టై అండ్ డై అసోసియేషన్ నూతన కార్యవర్గం హైదరాబాద్లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు భారత లవ కుమార్ పోచంపల్లికి టూరిజం బస్సులను తిరిగి ప్రారంభించలని అన్నారు. పోచంపల్లి చేనేత వస్త్ర వ్యాపారస్తుల అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో టై అండ్ డై గౌరవ అధ్యక్షులు కర్నాటి బాలరాజు ,ఉపాధ్యక్షులు ఈపూరి ముత్యాలు ,కుడికాల రామ్ నరసింహ ,ప్రధాన కార్యదర్శి ముస్కూరి నరసింహ ,సహాయ కార్యదర్శులు గంజి బాలరాజు , వనం దశరథ ,కార్యవర్గ సభ్యులు సీత భవాని,రచ్చ భాస్కర్ ,కండగట్ల శంకరయ్య,వేముల నరేష్ , నామాల శ్రీనివాస్, కడవేరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కులగణనకు అసెంబ్లీ తీర్మానించినందుకు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ బిసి నేతలు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 17, ( ప్రజా జ్యోతి ): రాష్ట్ర అసెంబ్లీ లో కుల గణన చేసేందుకు ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రాజీవ్ భవన్)లో శనివారం సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ బిసి నేతలు పాలాభిషేకం చేశారు. ఎన్నికల హామీని పార్టీ నిలబెట్టేందుకు సాహసం చేశారని వారన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పగిడి రాంలింగయ్య, చిరుమరి కృష్ణయ్య, టీ.అర్జున్, పొదిల శ్రీనివాస్, బసవయ్య గౌడ్, మెరుగు శ్రీనివాస్, కోట శ్రీనివాస్ రావు లున్నారు.



# కళ్ళకు నల్ల గంతలు కట్టుకొని వికలాంగుల వినూత్న నిరసన

మునగాల ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో ఖాళీ అయినా 3 రాజ్యసభ స్థానాల్లో 76 ఏళ్ల నుంచి రాజ్యాధికారానికి దూరమైన వికలాంగులకు అవకాశం కల్పించని కాంగ్రెస్ భారత రాష్ట్ర సమితి పార్టీల భరతం పడతామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా మునగాల మండలం కలకోవా గ్రామంలో వికలాంగుల సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాల్లో కాంగ్రెస్ కు రెండు భారత రాష్ట్ర సమితి పార్టీకి ఒక రాజ్యసభ స్థానం దక్కే అవకాశం ఉండడంతో ఏండ్ల తరబడి రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగుల సమాజానికి రెండు పార్టీలు అవకాశం కల్పించాలని తాము విజ్ఞప్తి చేశామని తమ విజ్ఞప్తి రెండు పార్టీల నాయకులు విస్మరించి మరోమారూ సకలాంగులకే రాజ్యసభ స్థానాలు కేటాయించేలా అభ్యర్థులను కేటాయించడం దురదృష్టకరమని కాంగ్రెస్ కు, భారత రాష్ట్ర సమితి (బి ఆర్ ఎస్)పార్టీలకు వికలాంగులు సమాజంపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే పార్టీలు ప్రకటించిన సకలాంగుల అభ్యర్థులను మార్చి వికలాంగులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేసారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6000 పింఛన్ ఇస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించడంతోపాటు రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టం 2016ను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.వికలాంగుల సంఘం మునగాల మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర గోపి యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోగుల శేఖర్ రెడ్డి ,సంఘం నాయకులు నాగవెల్లి కరుణాకర్, కొండ సైదులు ,కుర్రి నాగయ్య ,సాయి తదితరులు పాల్గొన్నారు





# 'ఆవిష్కర్త' పోస్టర్ రిలీజ్

**ప్రేక్షక ఆదరాభిమానాలు పొందాలి**

**దర్శకులు నీలకంఠ**

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రానికి చెందిన దర్శకుడు ప్రవీణ్ కుమార్ బోగ అవని క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెంబర్1 సినిమా టైటిల్ శనివారం విడుదల చేశారు. ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్ ను సినీ దర్శకులు నీలకంఠ రిలీజ్ చేయడం జరిగింది. ఈ సినిమా పేరు "ఆవిష్కర్త" గా ప్రకటించారు. ఈ సందర్భంగా అతిదులు మాట్లాడుతూ ఈ సినిమా ప్రేక్షక ఆదరాభిమానాలు పొందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ బోగ, నిర్మాత రుద్ర నవీన, కెమెరామెన్ ఉపేంద్ర సూరపల్లి, మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ కురాకుల, మేకప్ మ్యాన్ చందు, శ్రీరామ్, నటీనటులు కార్తీక్, కుషీ, ప్రణీత, శ్రీనివాస్, శ్రీహరి, నందు, శివ, రామ్, సాయి, రామకృష్ణ, భాను ప్రకాష్, మోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు

చింతపల్లి ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి): చింతపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు.చింతపల్లి టిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎక్స్ రోడ్లో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్. జిల్లా నాయకులు నటవ గిరిధర్. మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి. నరేంద్ర రావు. వర్కల మాజీ సర్పంచ్ రవి. ఉజ్జిని విద్యాసాగర్ రావు. కిరణ్ కుమార్ మండల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా కేసిఆర్ పుట్టినరోజు వేడుకలు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 17, ( ప్రజా జ్యోతి ):మిర్యాలగూడ పట్టణము లో బిఆర్ఎస్ పార్టీకార్యాలయంలో శనివారం పార్టీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యములో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మిర్యాలగూడ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి భారీ కేకు కట్ చేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులకు, శ్రేణులకు స్వీట్లు పంపిణీ చేశారు. కెసిఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహా రెడ్డి, డీసీఎంస్ ఛైర్మన్ దుర్గ%శీ%పూడి నారాయణ రెడ్డి, మాజీ రైతు బంధు జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, జడ్పీ కొ-ఆప్షన్ సభ్యులు మోహిసిన్ అలీ, మాజీ వైస్ ఛైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, చిట్టిబాబు, జడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, ఎంపీపీ బాలాజీ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, అన్నభీమోజు నాగార్జున చారి, చౌగాని బిక్షంగౌడ్, పట్టణ పార్టీ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, షోయబ్, సీనియర్ నాయకులు మెహనాజ్ బేగం, పట్టణ పార్టీ మహిళా అధ్యక్ష, కార్యదర్శి పెండ్యల పద్మ, కోదాటి రమా, మాజీ ఎంపీపీ జానయ్య, కరీం, కౌన్సిలర్లు ఇలియాస్, వజ్రం, సాధినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.





# మహాశివరాత్రి

## జాతరకు అన్ని ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి): శనివారం సాయంత్రం మేళ్లచెరువులోని శంభు లింగేశ్వర స్వామి ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని,శివరాత్రికి దర్శించుకునే భక్తుల సంఖ్య అధికంగా ఉంటుంది కావున ఏర్పాట్లు పగడ్బందీగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.బారికేడ్స్ నిర్మించి భక్తుల కొరకు ప్రత్యేక క్యూ లైన్ ఆర్ అండ్ బి అధికారులు ఏర్పాటు చేయాలన్నారు.ఆలయానికి చుట్టుపక్కల మేళ్లచెరువు గ్రామానికి వచ్చే రహదారుల వెంట ఉన్న పొదలను క్లియర్ చేయాలన్నారు.దేవాలయం ప్రాంగణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు తెలియజేశారు.మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు త్రాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆర్ డబ్ల్యు ఎస్ ధికారులకు ఆదేశించారు.ముఖ్యమైన ప్రాంతాలలో ఫెడ్ లైట్స్ ఏర్పాటు,అలాగే దేవాలయ ఆవరణ వద్ద కూడా ఫెడ్ లైట్ ఏర్పాట్లు చేయాలని విద్యుత్ అధికారులకు ఆదేశించారు.గ్రామంలో అంతర్గత రోడ్లు శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ పేర్కొన్నారు.మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో జగదీష్ రెడ్డి,జెడ్పిటిసి పద్మా గోవిందరెడ్డి,ఎంపీపీ కొట్టే పద్మ,తాసిల్దార్ జ్యోతి,దేవాలయ ఈవో కొండారెడ్డి,ఎంపీడీవో హుస్సేన్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు .

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**జడ్పిటిసి మామిడి అనిత అంజయ్య**



పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు జడ్పిటిసి మామిడి అనిత అంజయ్య ఆదేశాల మేరకు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా అనంతరం లో మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్ అధ్యక్షతన జరిగిన కేసీఆర్ జన్మదిన వేడుకలలో పెన్ పహాడ్ జడ్పిటిసి మామిడి అనిత అంజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు మిఠాయిలు పంచి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. తెలంగాణ కలను సహకారం చేసిన ఉద్యమ యోధుడు, కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా రైతులకు చివరి భూముల వరకు సాగునీరును అందించి రైతాంగ జీవితాల్లో వెలుగులు నింపిన రైతు బాంధవుడు, మిషన్ కాకతీయ తో చెరువులను పునర్జీవం తెచ్చిన ఆధునిక కాకతీయుడు, మిషన్ భగీరథ తో ప్రతి ఇంటికి తాగునీరు అందించిన అపర భగీరథుడు, కళ్యాణలక్ష్మితో పేదింటి ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం అందించిన మేన మామ.. పదేళ్ల పాలతో అఖండ భారతవనికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దిన తెలంగాణ జాతిపిత గులాబీ దళపతికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లు ,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ కుల గణనకు హామీ ఇవ్వడం అభినందనీయం

**బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు చింతకాయల నాగరాజు.**



ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి .. బీసీ కులగనన కు అనుకూలంగా హామీ ఇవ్వడం పై బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు చింతకాయల నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడారు బిసి కుల గనన వల్ల బీసీలు సంక్షేమ పథకాలకు రాజకీయంగా అధిక సంఖ్యలో అర్హులు కావడమే కాక వారికి ఆర్థికంగా ఎదగటానికి తోడ్పడుతుంది అని సంతోషం వ్యక్తం చేశారు..



# తండాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**తండాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామ్**
**తండాల సమస్యలు ఎమ్మెల్యే, మంత్రి దృష్టికి తీసుకెళ్లుతా.. కోదాడ ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య**

కోదాడ టౌన్ ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి: తండాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కోదాడ ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య అన్నారు. కోదాడ మండల పరిధిలోని మంగలి తండాలో ఎనర్జీ ఎస్ నిధులు ఐదు లక్షల వ్యయం తో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. దశలవారీగా అన్ని తండాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. తండాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే పద్మావతి మంత్రి ఉత్తమ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కృష్ణకుమారి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి, గ్రామ శాఖ అధ్యక్షుడు వీరు నాయక్ స్థానిక నాయకులు పాల్గొన్నారు

# వాయిలసింగారంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన

అనంతగిరి మండలం ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి: అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలోని 6వ వార్డు ఫరిధిలో ఉపాధి హామీ పథకం క్రింద మంజూరయిన 15 లక్షల రూపాయల నిధులతో %జజ% రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు శంఖుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి,నియోజకవర్గ నాయకులు బుర్రా పుల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి మౌలానా, గద్దె రామారావు, కంటు వేణు, కొల్లు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**ప్రభుత్వ దవాఖాన రోగులకు పండ్లు పంపిణీ**

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రజాసేవలో కొనసాగాలని ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో బిఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి కెసిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమైందని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిన ఘనత కేసీఆర్ కె దక్కుతుందని కొనియాడారు. కెసిఆర్ నిరాహార దీక్ష ఫలితంగానే, పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని గుర్తు చేశారు. కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో, ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రభుత్వ దవాఖాన రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్ వైస్ ఛైర్మన్ బత్క లింగస్వామి సింగిల్ విండో చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి బిఆరెస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేష్ కౌన్సిలర్ సామల మల్లారెడ్డి ప్రధాన కార్యదర్శి చిలువేరు బాలనర్సింహ గునిగంటి మల్లేష్ గౌడ్ సీత శ్రావణ్ దొడ్డమోని చంద్రం మునుకుంట్ల భానుచంద్రం నోముల మాధవరెడ్డి నక్కలా రాజిరెడ్డి శ్రీకాంత్ కర్నాటి అంజమ్మ బిఆరెస్ నాయకులు యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

హాలియా,ఫిబ్రవరి17(ప్రజాజ్యోతి) : తెలంగాణ తొలి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ జన్మదిన వేడుక కార్యక్రమాన్ని హాలియా ప్రధాన సెంటర్ లో సీకే యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి కెసిఆర్ జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్ అభిమానుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు,తిరుమలగిరి(సాగర్) మండల ఎంపీపీ ఆంగోత్ భగవాన్ నాయక్,అల్లి పెద్దిరాజు యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి,మండల కో ఆప్షన్ నెంబర్ షేక్ మున్న,బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, కౌన్సిలర్ ఫోరం అధ్యక్షులు వర్ర వెంకట్ రెడ్డి,బందిలి పెద్ద సైదులు, మైనార్టీ నాయకులు అంజాద్ ఖాన్, షేక్ జలీల్,షేక్ మక్బూల్,సికె యూత్ అధ్యక్షుడు బండి రమేష్, మద్దిమడుగు మార్క్కంచు కొమ్ముల నరసింహ,బిజిలి సుధాకర్,అభిమానుల్లుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వపరిపాలనా దినోత్సవ వేడుక

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కొంతమంది నాయకులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా అన్ని పాత్రులను పోషించి మెప్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్. రమాదేవి మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# లక్ష్య పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

హాలియా, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి) : హాలియా మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్యా ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం శనివారం ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి చంద్ర శేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను అభినందిస్తూ ఆయన మాట్లాడారు.అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. ఒక్కరోజు పరిపాలనలో విద్యార్థులు నాయకులుగా,ప్రజా ప్రతినిధులు, అధికారులు,ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై అవగాహన పెంచుకొని చక్కని అభినయాన్ని ప్రదర్శించారని అన్నారు. రాష్ట్రపతిగా రితిక,ప్రధానమంత్రి లోహిత్ రెడ్డి,గవర్నర్ మనోజ్ కుమార్మ,ముఖ్యమంత్రి లిఖిత్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి వినూత్న, ఎమ్మెల్యే యశ్వంత్ రెడ్డి,ఆర్ జెడి పూజిత,కలెక్టర్ సహస్ర సిద్ధి,డీఈవో భవ్య శ్రీ, ప్రిన్సిపల్ గా భవ్య శ్రీ లుగా చక్కగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నర్వనేని సతీష్ కుమార్, భాస్కర్ రెడ్డి,ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

